తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్




RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 7, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-

# విలువలతో కూడిన రచనలు భావితరాలకు అవసరం

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

అక్షర విజేత, విశాఖపట్నం

విలువలతో కూడిన రచనలు భవితరాలకు అవసరమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గరువారం గీతం యూనివర్శిటీలో జరిగిన దగ్గుపాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సాహం కల్పించే ఇలాంటి ఒక పుస్తకం రాయడం, అందులో చరిత్ర రాయడం అంత సులభం కాదన్నారు. అరిస్టాటిల్ అన్నట్టు చరిత్ర రాసినవారు గెలిచిన వారు అయితే ఆ రాత విధానం వేరుగా ఉంటుందని పేర్కొన్నారు.దగ్గుబాటి వెంకటేశ్వరరావు చరిత్ర మొత్తం కేవలం 350పేజీల్లో రాయడం గమనార్హమని, అదే అతని నైపుణ్యానికి కొలమానమని కొనియాడారు. ఆయన సొంత అనుభవాలను కూడా అందులో చొప్పించడం గమనార్హమన్నారు. వెంకయ్య నాయుడు చెప్పినట్టు దేశ చరిత్రను అనేక అంశాల్లో అనేక మంది వారి ఆలోచనలకు అనుగుణంగా

-మిగతా2లో



## మరొక పుస్తకం రాయాలి అని కోరుకుంటున్నా : వెంకయ్య నాయుడు

వివరాలు 2లో..

# ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణానికి భువనేశ్వరి భూమి పూజ

అక్షర విజేత, విజయవాడ

విజయవాడ నగరంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి ఇవాళ భూమిపూజ జరిగింది. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో భవన నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శంకుస్థాపన చేశారు. ఏపీలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యకలాపాలను విస్తరించే లక్ష్యంతో ఈ భవన నిర్మాణం చేపట్టారు. జీప్లస్ 5 అంతస్తులతో అధునాతన భవనాన్ని నిర్మించనున్నారు. ఇదే భవనంలో తలసీమియా కేర్ సెంటర్, రక్త నిధి కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

-మిగతా2లో





## శ్రీ మఠంలో ఘనంగా 430వ వర్ధంతి శ్రీ రాఘవేంద్ర స్వామిగలవారు మహోత్సవం

వివరాలు 2లో..



# సంగీత విద్వాంసుడు బండారు చిట్టిబాబు ఇకలేరు

అక్షర విజేత, శ్రీకాకుళం

సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు బండారు చిట్టిబాబు(88) ఇకలేరు. బుధవారం రాత్రి ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు వీడిచారు. శ్రీకాకుళంలో నివసిస్తున్న ఆయన అనారోగ్య సమస్యతో స్థానిక ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హార్మోనియం సాధన చేస్తూ పదహారేళ్ల వయసులోనే ప్రముఖ సినీ నటులు రావి కొండలరావు, దూసి బెనర్జీ, తిమ్మరాజు శివరావు సహకారంతో సుకుమార్ ఆర్కెస్ట్రాను స్థాపించారు. ప్రముఖ సినీ గాయకులు గేదెల

-మిగతా2లో




# రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు

- రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం ఎత్తాలి
- వైయస్సార్‌సీపీ ఎంపీలకు శ్రీ వైయస్ జగన్ దిశా నిర్దేశం
- తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ
- పార్టీ సమావేశం. పార్టీ ఎంపీలతో సమావేశమైన
- మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అ్యధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.

అక్షర విజేత తాడేపల్లి....!

ఈనెల 10వ తేదీ నుంచి పార్లమెంటు మలి విడత బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్టీకి చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. ఉభయ సభల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రస్తావించాల్సిన అంశాలపై పార్టీ ఎంపీలకు శ్రీ వైయస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, రాష్ట్ర సమస్యలపై పార్లమెంటు ఉభయ

-మిగతా2లో

## ఘనంగా ధ్వజారోహణం ఉత్సవం

వివరాలు 2లో..





# అన్నప్రసాదాల్లో అదనంగా 'వడ' ప్రసాదంను పంపిణీ చేసిన టీటీడీ చైర్మన్

అక్షర విజేత,తిరుమల

తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో గురువారం టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి టీటీడీ చైర్మన్ భక్తులకు వడ వడ్డింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్న ప్రసాదం మెనూలో భక్తులకు అదనంగా ఒక పదార్థం వడ్డించాలని ఆలోచన కలిగిందన్నారు.ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన అంగీకా రంతో వడల వడ్డింపు కార్యక్రమాన్ని ఈరోజు నుండి ప్రారంభించామన్నారు.

-మిగతా2లో

# విలువలతో కూడిన రచనలు భావితరాలకు అవసరం




వక్రీకరించి రాశారు.. వెంకటేశ్వరరావు ఉన్నది ఉన్నట్టు చెప్పారని ప్రశంసించారు. డీప్ డ్రైవ్ చేసి ఇలాంటి అద్భుత చరిత్ర రాయటం చాలా గొప్ప విషయమన్నారు. ట్రంప్ తరువాత ఏమిటి అన్న చరిత్ర కూడా మీరు రాయాలని నిర్మలా సీతారామన్ సూచించారు.

"బ్రిటిష్ వారు భారత చరిత్రను వక్రీకరించి రాశారు. వాస్తవం ప్రస్ఫూటించేలా రాయాలని సలహా ఇచ్చాను. మన వద్ద అంకెలు వ్యవస్థ ఉండేది. అది అరబ్బులు నేర్చుకున్నారు. దేశ విభజన కారణంగా మనం చాలా చరిత్రను కోల్పోయాం. తక్షశిలలాంటివి మనం కోల్పోయాం. మరుగునపడ్డ అనేక అంశాలు వెలుగులోకి తీసుకుని రావాల్సి ఉంది. మన చరిత్ర మన ఆనవాలు మన సంస్కృతిని వెలికి తీసి పుస్తకం రూపంలో రాయాలి. చరిత్ర జరిగినది జరిగినట్టు వాస్తవం రాయాలి. సొంత అభిప్రాయం ఉండకూడదు. ప్రపంచమంతా కుదుపులకు లోనవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో మనదేశానికి అవసరమైన రీతిలో మంచి విధానంలో బాధ్యతలు నిర్వర్తించారు. నిర్మలా సీతారామన్ కు అభినందనలు. చంద్రబాబు ఆలోచనలు బాగుంటాయి. అభివృద్ధి కాముకుడు. మంచి ఆలోచన ఉన్నవారు అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు."

### ప్రపంచ దేశాలు తిరిగి వాస్తవాలను పొందుపరిచాను

రచయిత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తకం ప్రారంభోత్సవానికి ఇంత మంది పెద్దలను పిలుస్తున్నాను. "ఒక రాజకీయ నాయకుడు ఎమ్మెల్యే అయిన వ్యక్తి పుస్తకం రాస్తే విలువ ఉంటుందా అని అనుకున్నాను. ఈ పుస్తకం చదివిన వారు బాగుంది అని చెప్పారు. చాట్ జిపిటిలో పుస్తకం మొత్తం అప్ లోడ్ చేస్తే.. చాట్ జీపీటీ వరల్డ్ ఫేమస్ రచయితలతో నేను రాసిన పుస్తకం ముందు కూర్చో గలిగింది. ఎందుకు అని చూస్తే, సమగ్రంగా ఉంది, కాంపిటేటివ్ విద్యార్థులకు ఉపయుక్తం అని తెలిసింది. నెహ్రూ, ఆర్నాల్డ్ లాంటి రచయితలతో పోల్చడం నాకు ఒకింత ఆనందం, సిగ్గు కూడా వేసింది. ప్రపంచ దేశాలు తిరిగాను. ఆయా దేశాల్లో స్ఫూర్తి ఇచ్చిన వారి గురించి ఐదు పేజీలు కేటాయించాను. అలాగే ఆయా దేశాలను నష్టపరిచే వారి గురించి కూడా రాశాను" అని రచయిత తెలిపారు.

## మరొక పుస్తకం రాయాలి అని కోరుకుంటున్నా : వెంకయ్య నాయుడు

భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు నాకు చాలా సంవత్సరాలుగా తెలుసు. అయితే అయన మనసులో ఇంత ఉందని తెలియదు. పుస్తకం తెలుగులో రాయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పుస్తకం పిల్లలకు అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నాను. ఇంత మంచి పుస్తకం రాసిన ఆయనకు అభినందనలు తెలుపుతున్నాను. ప్రపంచ చరిత్ర పుస్తకం రాయడం అంత సులభమైనది కాదు, కానీ ఇంత సరళంగా, సులభతరంగా రాయడం గొప్ప విషయం. చరిత్ర ద్వారానే మానవాళి తీరు తెలుసుకో గలుగుతాం. నందమూరి తారక రామారావు చరిత్ర రాయడం కూడా అంత సులభమైనది కాదు. నేను పెద్ద పెద్ద పుస్తకాలు చదవలేదు. కానీ మానవాళి జీవితాలను చదివాను. దేశంలో 520జిల్లాలు తిరిగాను. అందువల్ల కొంత అనుభవం వచ్చింది. నేను వీధి బడిలో చదివాను. వెంకటేశ్వరరావు కు చిన్నసలహా చరిత్రలో దేశంలోని అనేక అంశాలు బయటకు తెలియాల్సినవి ఉన్నాయి. వాటిపై వెంకటేశ్వరరావు మరొక పుస్తకం రాయాలి."

### 33 ఏళ్ల అనుభవానికి నిదర్శనం. ప్రపంచ చరిత్ర పుస్తకం

పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ "33 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎక్కడా వేలెత్తి చూపలేని వ్యక్తి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరావు. ఇంత అద్భుతమైన కార్యక్రమంలో నాకు జవాబు రాని ప్రశ్న ఏమిటంటే.. ఇందులో నా పాత్ర ఏమిటి? నేను మొట్టమొదటి సారి పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్న సమయంలో తనకు జరిగిన అనుభవం చెబుతూ.. అందరూ అన్నీ చెప్పారు." నేను చెప్పడానికి ఏమీ లేదు అని ఛలోక్తి ద్వారా వివరించారు. చరిత్ర విషయంకొస్తే.. గణితంకు ఇచ్చే ప్రాధాన్యత మనం చరిత్రకు ఇవ్వం. కానీ చరిత్రకు మనం అధిక ప్రాదాన్యత ఇవ్వాలి. జరిగిపోయిన అంశాలు గుర్తు చేసుకుని తప్పిదాలను ఆధిగమించి, అవగాహన చేసుకొని చరిత్రలో ఉండాలి. ఇంటి పెద్దను గౌరవిస్తాం, గ్రామంలో గ్రామ పెద్దలను గౌరవిస్తూ.. చరిత్రలో ఉన్నబాధ్యత కలిగిన వ్యక్తికి గౌరవం ఇవ్వాలి. ప్రపంచ చరిత్ర అంటే చాలా వాల్యూమ్ లు ఉంటాయి. ఈ పుస్తకంలో సమగ్రంగా.. సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంది. మన భావితరాలకు ఉపయోగ పడే పుస్తకం అవుతుంది." అని అన్నారు.

విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ మాట్లాడుతూ.. రచయిత దగ్గపాటి వెంకటేశ్వరరావు లాంటి గొప్ప వ్యక్తి రాసిని పుస్తకం ప్రారంభ మహోత్సవం మా క్యాంపస్ లో జరగటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి రచనలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ప్రజా ప్రతినిధులు, జేసీ కె. మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంగీత విద్వాంసుడు బండారు చిట్టిబాబు ఇకలేరు

ఆనంద్, బి. ఎ. నారాయణ, మండపాక శారద వంటి వందల మంది శిష్యులను తీర్చిదిద్దారు. దేవులపల్లి, ఆరుద్ర, సినారె, జొన్నవిత్తుల, దూసి ధర్మారావు తదితర రచయితల సాహి త్యానికి స్వరాలద్దారు. ' రాధ కథ, విశ్వరథం, సుధా బిందువులు సినిమాలకు సంగీత దర్శకుడిగా వ్యవహరించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చేతుల మీదుగా సత్కారం పొందారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణానికి భువనేశ్వరి భూమి పూజ

ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ సేవాభావంతో సమాజానికి అవసరమైన పనులు చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని నారా భువనేశ్వరి తెలిపారు. రక్తదానంతో పాటు తలసీమియా వ్యాధితో బాధపడే చిన్నారుల్ని ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామన్నారు. అత్యవసర వైద్య సేవలకు 24గంటలూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.'2026 ఫిబ్రవరిలో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయి. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపట్టాం. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు మాతో చేతులు కలపాలని కోరుతున్నాం. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నాం. నైపుణ్యం, శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య అందిస్తున్నాం. ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ట్రస్ట్ ముందుంటోంది. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నాం. రక్తదానాన్ని ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నాం.' అని భువనేశ్వరి పేర్కొన్నారు.

## అన్నప్రసాదాల్లో అదనంగా 'వడ' ప్రసాదంను పంపిణీ చేసిన టీటీడీ ఛైర్మన్

ఇప్పటికే భక్తులకు నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్న ప్రసాదాలు అందిస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. భక్తులకు పంపిణీ చేసే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పొదీన, సోంపును ఉపయోగించనున్నారు. అన్నప్రసాద కేంద్రంలో ఇకపై ప్రతిరోజూ ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు 35వేల వడలను భక్తులకు వడ్డించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో ఘనంగా 430వ వర్ధంతి శ్రీ రాఘవేంద్ర స్వామిగలవారు మహెూత్సవం



అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయంలోని శ్రీ మఠంలో ఘనంగా జరిగింది. శ్రీ రాయర బృందావనానికి పంచామృతాభిషేకం పూజాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ దివ్య మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. పంచామృతాభిషేకం తర్వాత, శ్రీ రాయర రథోత్సవాన్ని శ్రీ స్వామిజీ శుభప్రదంగా ప్రారంభించారు. తరువాత, శ్రీ స్వామిజీ దీప ప్రజ్వలనం చేయడం ద్వారా నాద హారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా, ప్రఖ్యాత సంగీత కళాకారులు భక్తితో తమ నాద నమన సేవను అందించారు. ఈ పవిత్రమైన మరియు గొప్ప కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రాయరు దైవిక ఆశీస్సులను పొందారు.

## పీఎం జన్‌మన్ సాధారణ గృహాల సర్వే పనులు వేగవంతం చేయాలి

**- భారతీయ జనతా పార్టీ అరుకు నియోజకవర్గ కన్వీనర్ శెట్టి రాజు**

అక్షరవిజేత,అనంతగిరి :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జన్‌మన్ సాధారణ గృహాల సర్వే పనులు వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ అరుకు నియోజకవర్గ కన్వీనర్ శెట్టి రాజు గురువారం పాత్రికేయులతో మాట్లాడారు. సాధారణమైన జన్‌మన్ గృహాల గిరిజన ప్రాంతంలో అన్ని కులాల వారికి వర్తింప చేస్తుందని ప్రతి గ్రామ సచివాలయం సిబ్బంది ప్రజలందరికీ అవగాహన పరచాలని అలాగే గ్రౌండింగ్ అయిన పనులు వేగవంతం చేయాలని గృహాల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడాలని హౌసింగ్ అధికారులను కోరారు. నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్లకు సంబంధించిన బిల్లులు అప్‌లోడ్ చేసి చెల్లింపులు సత్వరమే జరిగేలా చూడాలన్నారు. ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిర్మాణాల పురోగతికి సంబంధించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

# ఘనంగా ధ్వజారోహణం ఉత్సవం.





అక్షర విజేత మంగళగిరి...!



శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన గురువారం ధ్వజారోహణము నిర్వహించారు. స్వామివార్లకు ఎదురుగా ముఖ మండపంపై ఉన్న గరుడ ఆళ్వార్ కు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ధ్వజారోహణములో గరుత్మంతునికి నివేదన చేసిన ప్రసాదమును గరుడ ముద్దలు పేరుతో సంతానం లేని దంపతులకు ప్రసాదంగా అర్చక స్వాములు పంపిణీ చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడ ముద్దులకు ప్రత్యేకత సంతరించుకోవడంతో పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఉత్సవ విశిష్టతను వివరించారు. బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైన ఘట్టం ధ్వజారోహణము అన్నారు. ఋత్విగ్వరణ, అంకురారోపణాది కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి కల్యాణోత్సవమునకు భక్తజనులను, దేవతలను ఆహ్వానించుటకై గరుత్మంతుని ధ్వజముపై ప్రతిష్ఠిస్తారన్నారు. అష్టనాగాధిపతియైన గరుత్మంతునికి నివేదన చేసిన ప్రసాదము గరుడ ముద్దలను సంతానం లేని దంపతులు ప్రసాదంగా స్వీకరించిన యెడల సంతానవంతులు కాగలరని ఆయన అన్నారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం జరిగింది. ఉత్సవానికి మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

## గ్రామ సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

**ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలను వేగవంతం చేయాలి.**
**నిర్లక్ష్యం చేస్తే మూల్యం తప్పదు.**
**ఎంపీడీవో ఏవివి కుమార్.**

అక్షరవిజేత,అనంతగిరి :

అనంతగిరి మండలంలోని ఎంపీడీవో ఏవివి కుమార్ పలు గ్రామ సచివాలయాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం 4 గ్రామ సచివాలయం సందర్శించి నివేదిక సమర్పించవలసిన సందర్భంగా మొదటగా ఎగువ శోభ గ్రామ సచివాలయం సందర్శించారు సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయో లేదా విషయంపై అరా తీశారు. సిబ్బందితో ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలపై కార్యాలయం పని వేళల్లో సుముఖత ఫీల్డ్ మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరి అని సూచించారు. నిర్లక్ష్యానికి శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### అనంతగిరి మండల కేంద్రం గ్రామ సచివాలయం సందర్శన.

అనంతగిరి గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ సందర్శించారు సిబ్బంది పనితీరుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇకపై క్లస్టర్ విధానంలోనే గ్రామస్థాయిలో




అన్ని ప్రభుత్వ ప్రధాన సర్వేలు చేయవలసి ఉంటుందని దీనికి సంబంధించి క్లస్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. అన్ని సర్వేలు సంబంధిత ఉద్యోగి మాత్రమే చేయాలని సూచించారు. కార్యక్రమంలో అనంతగిరి ఎగువ శోభ గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శాసనసభసభ్యులు చిర్రి బాలరాజు చేతులు మీదుగా సీఏంఆర్ఎఫ్‌చెక్‌లు పంపిణి



**అక్షర విజేత జీలుగుమిల్లి.**

పోలవరం శాసనసభ్యులు సిఫార్సు మేరకు లబ్ధిదారులకు సుమారు 12,05,0000/- రూపాయిల %జవీ=ఖీ% చెక్కులు మంజూరు చేయడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షులు సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులందించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదము, మా సిఫారసు మేరకు బడుగు బలహీన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత గా ఇప్పటివరకు మా నియోజకవర్గంలో సుమారు 70చెక్కులు అందించడం జరిగింది కృతజ్ఞత ల ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి - పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.తెలిపారు.

## బొలిశెట్టి నియామకం అభినందనీయం




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

కాకినాడ జిల్లా పిఠాపురంలో 14వ తేదీన నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు క్రౌడ్ మేనేజ్మెంట్ చైర్మన్ గా ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసన్ నియమించడం అభినందనీయమని పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి పేర్కొన్నారు. వర్తనపల్లి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యచరణ సమావేశానికి యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిఠాపురం నియోజవర్గం చిత్రాడ వద్ద నిర్వహించే వేడుకలకు భారీ సంఖ్యలో జన సమీకరణ చేయాలని అందకు తగ్గట్టుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 9న జాబ్ మేళా



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో ( తాడేపల్లిగూడెం)**

తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెద తాడేపల్లిలోని లోటస్ హైస్కూల్లో 14 తేదీ సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ వెల్లడించారు. దాదా పు 60 కంపెనీలు జాబ్ మేళాలో పడుకుంటే అన్నారు. వివిధ బ్యాంకుల తో పాటు సాఫ్ట్వేర్ ఫార్మసీ కంపెనీలు రిక్రూట్మెంట్ చేసుకుంటాయన్నారు. పదవ తరగతి నుంచి డిగ్రీ, పీజీ, ఇతర సాంకేతిక విద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు కూడా జాబ్ మేళాలో పాల్గొన వచ్చున్నారు . అభ్యర్థుల కోసం నాలుగు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామన్నారు. గుండు మొగుల సురేష్, నల్లగంచి రాంబాబు, పై బోయిన వెంకటరామయ్య, మైలవరపు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి 68వ వార్షికోత్సవం

## శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారినీ దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

**అక్షర విజేత జీలుగుమిల్లి**

శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి 68వ కూడా వార్షికోత్సవ తిరునాళ్ల సందర్భంగా ఏలూరు జిల్లా/జీలుగుమిల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేసి,దర్శించుకుని, తిరునాళ్ళు ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. జీలుగుమిల్లి మండలంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొన్నటి వరకు ఒక్క శాసనసభ్యులు లేరు. నేడు నేను శాసనసభ్యులుగా ఉన్నానంటే అమ్మవారి కృపయే అని నేను బలంగా నమ్ముతున్నాను. అమ్మవారి 68వ వార్షికోత్సవ తిరుణాలు, మునుపేన్నడు లేనివిధంగా, సుమారు పాతికమంది కమిటీ సభ్యులను నియమించి, అంగరంగ వైభవంగా చేయడానికి, మా వంతు సహాయంతో, దాతలు సాకారంతో, అమ్మవారి దయతో ముందుకు వెళ్తున్నాము.

ప్రజల అవసరలకు అనుగుణంగా మెడికల్ క్యాంప్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి అసాంఘిక కార్యక్రమలు, అవాంఛనీయ సంఘటనలు, అపశృతులు జరగకుండా ఈ 6రోజులు పోలీసు డిపార్ట్మెంట్ వారు పర్యవేక్షణలో ఉంటుంది. నేను కూడా ప్రతి గంట గంటకు పరిస్థితులు గురించి ఆరా తిస్తుంటాను.శాసనసభ్యులు బాలరాజు



అన్నారు కావున భక్తులందరూ ,కుటుంబ సభ్యులతో వచ్చి, అమ్మవారిని దర్శించుకుని, సకల ఐశ్వర్యం, ఆరోగ్యలతో ఉండాలని,యావత్ మంది భక్తులకు స్వాగతం పలుకుతూ

ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనుగు రవి గారు, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము గారు, సుంకువల్లి సాయి గారు, గుడ్ల రాంబాబు గారు, ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరావు గారు, కమిటీ సభ్యులు, చీణ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ వేడుక జయప్రదం చేయండి





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో ( తాడేపల్లిగూడెం)**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడలో 14 నిర్వహించి జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు పార్టీ యువనేత రాజేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజవర్గంలోని పెంటపాడు మండలం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి నాయకుల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ప్రజా ప్రజా సమస్యలను ప్రశ్నించడానికి స్థాపించిన పార్టీ నేడు ప్రజల సమస్యలను తీర్చే స్థాయికి ఎదిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు నూటికి వచ్చినట్లు మాట్లాడుతున్నప్పటికీ మనం అంతా సంయమనంగా సమాధానం చెప్పామని దానిని అలుసుగా తీసుకుని కొందరు రెచ్చిపోతున్నారు అన్నారు. ప్రతి కార్యకర్త వారి స్థాయికి దిగజారకుండా గట్టి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో జనసేన పార్టీకి ఎంతో ఆదరణ ఉందని అది పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమైందని దానిని మరింత స్థాయికి పెంచే విధంగా జన సైనికులు ప్రవర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెంటపాడు మండల పార్టీ అధ్యక్షుడు పుల్ల బాబి, కసిరెడ్డి మధులత, అడబాల నారాయణమూర్తి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి**





**అక్షర విజేత కుప్పం :**

చిత్తూరు జిల్లా కుప్పం మండలం పైపాళ్యం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నంలు హాజరయ్యారు. రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అలాగే క్రీడలలో కూడా రాణించాలన్నారు. విద్యతోనే భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం మాట్లాడుతూ...పాఠశాల అభివృద్ధికి సూచనలు సలహాలు అందించారు. అలాగే తన వంతు సహకారం పాఠశాలకు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, జెకె సంతోష్, కనకరాజు, భరణి, గోవిందస్వామి, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరి, ఎంపీటీసీ ఆర్ముగం, పాఠశాల చైర్మన్ దామోదరం, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నా నియోజకవర్గంలో సీసీ రోడ్లకు మాత్రమే అనుమతులు ఇవ్వండి



**అక్షరవిజేత,భీమవరం :**

## గ్రామాల్లో డంపింగ్ యార్డు కు స్థలాలు సేకరించాలి.. డ్రైయిన్లు నిర్మించాలి .. ఎమ్మెల్యే అంజిబాబు..

నా నియోజకవర్గంలో సీసీ రోడ్లు వేస్తానంటేనే అను మతులు ఇవ్వాలని, తారు రోడ్లు వేస్తాను అంటే మాకు వద్దని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అసెంబ్లీ సమావేశంలో గట్టిగా మాట్లాడారు. ఒక్కసారి సిమెంట్ రోడ్డు వేస్తే 15 ఏళ్ల వరకు వెనక్కి చూడనవరం లేదని, తారు రోడ్లు వేస్తుంటే .. బిల్లులు పెట్టుకునే లోపే గుంతలు పడిపోతున్నాయని, డెల్టా ప్రాంతంలో సీసీ రోడ్లు వేయాలని ఆర్ అండ్ బి మంత్రిని కోరారు. అదే విధంగా గ్రామాల్లో రోడ్లు వేస్తున్నా డ్రెయిన్లు లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోతుందని, అదే విధంగా గ్రామంలో డంపింగ్ యార్డ్ లు లేక చెత్త చెదరాలను ఎక్కడ బడితే వేస్తున్నారని, ప్రభుత్వం వాటిపై దృష్టి పెట్టి స్థల సేకరణ చేసి డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేయాలని కోరారు.

# రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు

- పోలవరం ప్రాజెక్టు ఎత్తు. విశాఖ స్టీల్ ప్లాంట్ మిర్చికి మద్దతు ధర.
- వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ
- ఇంకా పలు అంశాలపై సమావేశంలో చర్చ
- వీటన్నింటిపైనా ఎక్కడా రాజీ లేకుండా పోరాడాలి
- పార్టీ ఎంపీలకు శ్రీ వైయస్ జగన్ ఆదేశం
- డీలిమిటేషన్‌పైనా ఎంపీల సమావేశంలో ప్రస్తావన
- నియోజకవర్గాల పునర్విభజనపై స్పష్టత రావాలి,
- ఆ మేరకు కేంద్రం స్పందించేలా చొరవ చూపాలి
- సమావేశంలో పార్టీ ఎంపీలకు వైయస్ జగన్ సూచన

సభల్లో పార్టీ ఎంపీలు గట్టిగా గళం వినిపించాలని సమావేశంలో శ్రీ వైయస్ జగన్ ఆదేశించారు.రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తాల్సిన అంశాలపై ఈ సందర్భంగా సమావేశంలో చర్చ జరిగింది.రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు కాగా, ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకమని శ్రీ వైయస్ జగన్ స్పష్టం చేశారు. అలాంటి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు అన్నది రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం అని, కేంద్ర క్యాబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులు ఉన్నా, వారు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణమని ఆయన అన్నారు.కాగా, రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా, రాష్ట్ర ప్రయోజనాల విషయంలోనూ టీడీపీ ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్టు. వ్యవహరిస్తున్నారని సమావేశంలో వైయస్సార్సీపీ ఎంపీలు ప్రస్తావించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లేందుకు తాము వెనకాడ్డం లేదని, టీడీపీ ఎంపీలతో కలిసి ప్రధాని సహా కేంద్రంలో సంబంధిత మంత్రులను కలవాలని కూడా ప్రతిపాదించామని, కానీ టీడీపీ ఎంపీలు ముందుకు రాలేదని వైయస్సార్‌సీపీ ఎంపీలు వెల్లడించారు.పోలవరం ఎత్తు విషయంలో రాష్ట్రం తరఫున పార్లమెంటులో గట్టి పోరాటం చేయాలని, ఈ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని పార్టీ ఎంపీలను శ్రీ వైయస్ ఆదేశించారు అలాగే ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలని, ఆ సంస్థ ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా పార్టీ ఎంపీలు పోరాడాలని శ్రీ వైయస్ జగన్ నిర్దేశించారు.నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ జరుగుతోందని, దీని వల్ల ఉత్తరాదిలో పెరిగినట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం సాగుతోందని సమావేశంలో ఎంపీలు వెల్లడించారు. దీనిపై స్పందించిన శ్రీ వైయస్ జగన్, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని సూచించారు.వన్ నేషన్. వన్ ఎలక్షన్‌'పై ఈ సమావేశాల్లో చర్చకు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేసిన ఎంపీలు.. ఒకేసారి కేంద్రం, రాష్ట్రంలో జరిగే ఎన్నికలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన శ్రీ వైయస్ జగన్.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలని నిర్దేశించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని, మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు కూడా, ఆ తర్వాత బ్యాలెట్ విధానానికి మళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టగా, వాటిలో పూర్తైన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సమావేశంలో ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య రంగంపై సీఎం చంద్రబాబు కత్తికట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ఎంపీలు ప్రస్తావించగా, ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించాలని శ్రీ వైయస్ జగన్ ఆదేశించారు.పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడంతో పాటు, ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని శ్రీ వైయస్ జగన్ వెల్లడించారు. ఎన్నో వ్యవప్రయాసలకోర్చి, అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించామని, కానీ ఈరోజు వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను నీరు గారుస్తున్నారని, అందుకే ఈ అంశాన్ని పార్లమెంటులో గట్టిగా ప్రస్తావించాలని ఆదేశించారు.శ్రీ వైయస్ జగన్ భద్రతవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా తప్పు బట్టిన ఎంపీలు.. మాజీ ముఖ్యమంత్రిగా, జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న నేతకు తగిన భద్రత కల్పించడం లేదని ఆక్షేపించారు. జగన్‌గారి గుంటూరు మిర్చి యార్డు సందర్శన సమయంలో, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయకపోవడాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ విషయాన్ని అంత తేలిగ్గా విడిచి పెట్టబోమన్న వారు, ప్రజా నాయకుడిగా ఉన్న జగన్‌గారు ప్రజల్లోకి వెళ్లకుండానిరోధించడానికి, ఆయనకు భద్రతా సమస్యలు సృష్టించడానికి ఇలాంటి చర్యలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. అందుకే ఈ విషయాన్ని కూడా పార్లమెంటులో గట్టిగా లేవనెత్తుతామని వైయస్సార్‌సీపీ ఎంపీలు వెల్లడించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (వైయస్సార్‌సీపీపీ) నేత వై.వీ.సుబ్బారెడ్డి, వైయస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాజ్యసభలో వైయస్సార్‌సీపీ నాయకుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌తో పాటు, ఎంపీలు గొల్ల బాబూరావు, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎం.గురుమూర్తి, తనూజారాణి, రఘునాథరెడ్డి ఇంకా పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లు అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన



**అక్షర విజేత, దేవరపల్లి**

ఆశా వర్కర్ల చలో విజయవాడ కార్యక్రమం పై ప్రభుత్వం నిర్బంధం విధించడాని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ ఖండించారు గురువారం చలో విజయవాడ వెళు తున్న ఆశ వర్కర్లను అక్రమంగా నిర్బంధించి న దేవరపల్లి పోలీస్ స్టేషన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ న్యాయమైన కోర్కెల కోసం చలో విజయవాడ వెళ్తున్న ఆశ వర్కర్లును దౌర్జన్యంగా బెదిరించి వాహనాల నుండి దింపి వేయడం దారుణం అన్నారు స్టేషన్లో అక్రమంగా నిర్బంధించడం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ పద్ధతులను ఉద్యమాల విషయంలో అనుసరిస్తుందని అన్నారు ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పెరిగిపో తున్న పని భారాన్ని అరికట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అయిన పర్తి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ ఆశ యూనియన్ నాయకులు తొర్లపాటి ఇందిరా టిమోదమ్మ ఏ ప్రసన్న కే సత్యవతి ఆర్ భారతి తదితరులు పాల్గొన్నారు నిరసన అనంతరం నిర్బంధంలోకి తీసుకున్న వారిని విడుదల చేశారు

# అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో ఎస్సీ లకు చెందిన స్మశాన స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణపనులకు సర్పంచ్ పీతల బుచ్చిబాబు, కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పై దృష్టి సారించిందన్నారు. గుంతలు లేని రోడ్ల ను నిర్మిస్తోందని మారుమూల గ్రామాల్లో సైతం తారు రోడ్లు వేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ డిఎ దళిత కమిటీ సభ్యులు మలకా వెంకట్రావు, మేళం గాంధీ, గరపాక మూర్తి, సిరా వెంకటేశ్వరరావు, పిట్టా వెంకటేశు లు, ఎన్ శ్రీను, ఎం.డేవిడ్ రాజు, కూటమి నాయకులు వి.రాంబాబు, అడపా వెంకన్న బాబు, రామానాయుడు, రవి, రాజేష్, చిరంజీవి పాల్గొన్నారు. రెవరెండ్ డేవిడ్ పాల్, రెవరెండ్ రాజశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి పనులు ప్రారంభించారు.

# విశ్రాంత జడ్జి యస్.వి. నెల్సన్ రాజు మృతి తీరని లోటు







**అక్షరవిజేత,భీమవరం:**

ఇటీవల మృతి చెందిన విశ్రాం త జడ్జి యస్.వి. నెల్సన్ రాజు సేవలు కొనియాడుతూ సం తాప సభ నిర్వహించినట్లు ఎపి యస్ సి వెల్ఫేర్ అసోసి యేషన్ భీమవరం అధ్యక్షుడు కెప్టెన్ డా. ఎ. వీరయ్య తెలి పారు. ఈ సందర్భంగా పలు వురు వక్తలు మాట్లడుతూ, విశ్రాంత జడ్జి యస్.వి. నెల్సన్ రాజు మృతి భీమవరం పట్ట ణానికి తీరని లోటనీ, వారి కుటుంబ సభ్యులకు వివిధ సంఘాల తరపున ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ, అంబేడ్కర్ భవన్ అవరణలో మౌనం పాటించి నివాళులు అర్పించారు. తదుపరి వారి కుటుంబ సభ్యులకు అన్ని ప్రజా సంఘాల తరపున సంతాప సందేశం పంపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విశ్రాంత జడ్జి యస్.వి. నెల్సన్ రాజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్నారనీ, వారు అంకిత భావానికి నిదర్శ నమనీ, వారితో అందరికీ చక్కటి అనుబంధం ఉందనీ, వారు న్యాయ కోవిదుడుగా కుల మతాలకు అతీతంగా కృషి చేశారనీ, వార్ మృతి కు తీరని లోటనిపేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో యన్.డి.యస్. యెఫ్ వ్యవస్థాపకులు డా.గూడపాటి శాంతా రావు, బహుజన జె.ఏ. సీ గౌరవ అధ్యక్షులు కాటం స్టాన్లీ, అధ్యక్షులు తాళ్లూరి మధు, దళిత ఐక్య వేదిక అధ్యక్షులు గంట సుందర్ కుమార్, సి.పి.ఐ.జిల్లా కార్యదర్శి చెల్లుబోయిన రంగారావు, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు వై.న్యూ టన్, సీనియర్ న్యాయవా దులు డి. కె.వి. ప్రకాష్ ఈ.కృ పానందం,కె.విజయ కుమార్, కోరం ముసలయ్య, విజయ బాబు అసోసియేషన్ ఆర్గనై జింగ్ సెక్రటరీ పి రాజ బాబు, కోశాధికారి కె.సోమయ్య, సభ్యులు పి.అమూల్య రావు, కె. నాగ రాజు,పి. శ్రీనివాస రావ పాల్గొన్నారు.

# ఘనంగా 'ఫ్రాస్ 'జయంతి వేడుకలు



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

భారతదేశంలో ఫార్మసీ విద్య పితామహుడిగా పేరుగాంచిన ప్రొఫెసర్ ఎం ఎల్ ఫ్రాక్స్ జయం తి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ లో ఫార్మసీ విభాగంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్ మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి ఫ్రాస్ చేసిన కృషిని వివరించా రు. కార్యక్రమంలో ఫార్మసీ కోర్స్ సమన్వయకర్త లిఖిత ఫార్ములా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బెండపూడి రెవెన్యూ గ్రామంలోమామిడి తోటల క్షేత్రస్థాయి పరిశీలన మరియు రైతులకు అవగాహన

**జిల్లా హెచ్ ఓ అధికారి మల్లికార్జున్.**



**అక్షర విజేత కోటనందూరు.**

బెండపూడి రెవెన్యూ గ్రామంలో మామిడి తోటల క్షేత్రస్థాయి పరిశీలన మరియు రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం జరిగిన ది. మామిడి పూత విచుకున్నపటినుంచి తేలికపాటి తడులతో ప్రారంభించి నీటిని ఇవ్వాలి. పిందె కట్టిన దశలో, రెండవ దఫా ఎరువులను సిఫారసు చేసిన ఎరువులను వేసుకోవాలి. తేనె మంచు పురుగు నివారణకు, బుప్రోఫిజిన్ 1.5 ఎంఎల్/లీటర్ లేదా బుప్రోఫిజిన్ ం ఆసిఫెట్ 1గ్రా/లీటర్ లేదా డైనోటేఫ్యురాన్ 0.2గ్రా/ లీటర్ తో పాటు వేప నూనె 3 మీ.లీ/లీ, జిగురు 0.5ఎంయల్/లీటర్ కలిపి పిచికారి చేయాలి. తామర పురుగు నివారణకు, నీలం రంగు జిగురు అట్టలు చెట్టు మార్చి చెట్టుకు, ఒకటి చొప్పున పెట్టుకోవడం, పాదులో ఫాలిడాల్/క్లోరోపైరిఫాస్/వేప

పిండి వేయడం ద్వారా నిద్రావస్/కోశస్థ దశలను నిర్మూలించడం, ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా అసిఫేట్ 1.5 గ్రా లేదా ఇమిడా 0.5 మి.లీ.లేదా థయోమెథాక్సామ్ 0.3 గ్రా లేదా స్పైనోశాద్ 0.4 మి.లీ. లేదా

ప్రొఫెనోఫాస్2 మీ.లీ./లీ. లేదా అసిటామీప్రిడ్ 1 గ్రా/లీ. లేదా డెట్కమిథోయేట్2 మి.ఈ. లేదా వేపనూనె10000 పిపిఎం 2 మి.లీ/.లీ. పిచికారి. కాయ నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు పండ్ల కవర్లను తొడగాలి.

అధికంగా పూత, పిందె రాలుతున్నప్పుడు ప్లానోఫిక్స్ 2 మిలి/10 లి నీటికి కలిపి, డోసు ఎక్కువ కాకుండా, వేరే ఇతర మందులతో కలపకుండా ఉదయం/సాయంకాల సమయాల్లో పిచికారి చేయాలి.

జీవన ఎరువులను 250 గ్రా చొప్పున పశువుల ఎరువులో కలిపి వాడుకోవడం ద్వారా మొక్కకి పోషకాల లభ్యతను పెంచవచ్చు. కాయ పెరిగే దశలో 13:0:45 10గ్రా/లి. యూరియా 5గ్రా/లి పిచికారి చేసినచో కాయ ఎదుగుదలకు తోడ్పడుతాయి.ఈ కార్యక్రమం లో హెచ్ ఓ అధికారిని విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలో అగ్నిప్రమాదం

**అక్షర విజేత జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలం పాకలగూడెం గ్రామంలోనే పామాయిల్ తోటలో గురువారం గడ్డివాము దగ్ధం కావడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా పామాయిల్ తోటలో మంటలు చెలరేగడంతో వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై పి. నవీన్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మంటలను అదుపు చేశారు. అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు.



## పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి .. ఎమ్మెల్యే అంజిబాబు



అక్షరవిజేత,భీమవరం :

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతుకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతు పండించిన పంట వాతావరణ విపత్తుల వల్ల నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, నేడు రాష్ట్రంలో వ్యవసాయం చేసే రైతులకు గిట్టుబాటు ధర రాక సంతోషంగా లేరని అన్నారు. రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేటి మహిళా మూర్తులే చైతన్య మూర్తులు

కమిషనర్ రామచంద్ర రెడ్డి...




అక్షరవిజేత,భీమవరం :

సమాజంలో దేశ అభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా సహాయ పడుతున్నారని, నేటి మహిళా మూర్తులే చైతన్య మూర్తులని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. జిల్లా సర్వోదయ మండలి, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సెయింట్ మేరిస్ హాస్పటల్లో డాక్టర్లు, నర్సులను సత్కరించి గుడ్డ సంచులను ఉచితంగా అందించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 72 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సెయింట్ మెరిస్ వ్యవస్థ లో నర్సులు, డాక్టర్లు అందిస్తున్న సేవలు అద్వితీయమని, పరిశు భ్రత లో కూడా ఈ ఆసుపత్రి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని అన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ నిషేదంలో ప్రచారం చేయాలని, ప్లాస్టిక్ వల్లే కలిగే అనర్థాలను రోగులకు వివరించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మహిళ సాధికారత - ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ నిర్వహించి ఆసుపత్రి లో వైద్య సేవలు అందిస్తున్న 6 గురు డాక్టర్లు, నర్సులు డా గ్రాసియా, డా సిమ్లి, డా సింధు, సిస్టర్ మెరి, డా సెలీన్, ఏవో సిస్టర్ రెజ్జి లను సత్కరించామని అన్నారు. 76 మందికి ఉచితంగా గుడ్డ సంచులను అందించామని అన్నారు. నిషేద కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి



అక్షరవిజేత,భీమవరం :

దంతాలు బాగుంటేనే ఆహా రాన్ని మంచిగా నమిలి మిం గడంతో త్వరగా జీర్ణమై శక్తి వస్తుందని, దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని దంత వైద్యులు డా ఎస్ గౌతమ్ అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భీమవరం 32 డెంటల్ హాస్పటల్ లో ప్రపంచ దంత వైద్య దినోత్సవం సందర్బంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డా గౌతమ్ మాట్లాడుతూ మనదేశంలో చాలామంది ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తారని, పలు వ్యాధుల ప్రారంభ సంకేతాలు, లక్షణాలను ముందుగా గుర్తిస్తే అరికట్టవచ్చునని అన్నారు. అవగాహన లోపం, కొన్ని రకాల అపోహలతో కూడా కొంతమంది చికిత్స మానుకొని దంత సంరక్షణపై నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రస్తుతం దంత వైద్య చికిత్సలో చాలా మార్పులు వచ్చాయని, పుట్టిన పిల్లల నుంచి పెద్ద వారి వరకు దంత సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు. బ్రష్ చేసుకునే విధానం, తినే ఆహారంపై సరైన శ్రద్ధ వహించకపోవడంతో దంతాలు పాడవుతున్నాయన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మానవ శరీరంలో ప్రతి అవయవం సున్నితమైనదని, నిర్లక్ష్య ధోరణితో వ్యాధి వచ్చే వరకు నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. అనంతరం 22 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలను నిర్వహించి, డా గౌతమ్ ను సత్కరించారు.

## రాష్ట్ర మంత్రి కేఎండి ఫారూక్‌ని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

అక్షర విజేత ఎమ్మిగనూరు



రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు కేఎండి ఫారూక్ ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి. అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి. ఎమ్మిగనూరులో నూతన కోర్టు భవనం నిర్మాణం గురించి, మైనార్టీ సంక్షేమం, సమస్యల గురించి మంత్రి ని విన్నవించారు.బి

# విద్యార్థులకు పోలీసుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి!





గోపాలపురం అక్షర విజేత,

విద్యార్థునులు దిశ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఎస్సై కర్రీ సతీష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు మహిళా చట్టాలపై, తమను తాము కాపాడుకునే విధానంపై అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళా దినోత్సవం పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల, మేరకు గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ రక్షక్, సభ్య సమాజంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా పలు అంశాలపై, అవగాహన కల్పిస్తూ బాలికలు ఫోక్స్ చట్టం, హక్కులపై, మహిళలు బాలికలు వృద్ధులు తమను తాము ఎలా రక్షించుకోవాలి.

సమాజం పట్ల అవగాహన నూతన చట్టాలు వాటి యొక్క ఆవశ్యకత గూర్చి మహిళ.

సమాజంలో మహిళల ప్రాధాన్యత గూర్చి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ రాపాక బాల కుమారి విద్యార్థులకు సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది.

# డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు వేయరాదు



ఎంపీడీవో శ్రీనివాస్.



గోపాలపురం అక్షర విజేత,

డ్రైనేజీలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వేయరాదని ఇంచార్జ్ ఎంపీడీవో వి ఎస్ ఎస్ శ్రీనివాస్ గ్రామస్తులకు సూచించారు. గురువారం స్థానిక ఉప్పరగూడెంలో స్వచ్ఛభారత్ లో భాగంగా డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థ పదర్థాలు వేయరాదని, మురగునీరు, వెళ్లకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు వ్యాధులకు గురవుతారని, అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు.ప్రజలు చైతన్యవంతులై తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా నిల్వ చేసి, గ్రీన్అంబాసిడర్ ఇంటింటికి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరు పారిశుద్య కార్మికులకు తడి, పొడి చెత్త వేరువేరుగా అందించాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని, ప్లాస్టిక్ కవర్లు వాడ రాదని సూచించారు.పరిసరాల పరిశుభ్రత పై, తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన ఎంపీడీవో శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి అనురాధ, నీడ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ చాపల బాబురావు, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# పొగాకు బేరం ధ్వంసం భారీ ఆర్థిక నష్టం



గోపాలపురం అక్షర విజేత

, మండలంలోని వాదాలగుంట గ్రామంలో వర్జినియ పొగాకు బ్యారన్ లో నిప్పుండుకొని సుమారు 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లుతుందని అగ్నిమాపక అధికారి అబ్రహం తెలిపారు. గురువారం వాదలగుంట గ్రామంలో గడా కుమారికి చెందిన వర్జినియ పొగాకు బ్యారన్ దగ్ధమైనట్లు తెలిపారు. స్థానిక రైతులు బేరన్ నిప్పు అంటుకోవడంతో జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయడంతో హుటాహుటినజంగారెడ్డిగూడెం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.ఈ సంఘటనలో సుమారు ఐదు లక్షల ఆస్తి నష్టం ఉంటుందని అగ్నిమాపక అధికారి అబ్రహం తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో ప్రధాన వాణిజ్య వర్జినియ పొగాకు పంటకావడంతో సుమారు 200 హెక్టార్లు వర్జినయ పంట పండిస్తున్నారు .ప్రతి సంవత్సరం, పోకు బేరన్లు, నిప్పుకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా గడ్డివాములు, వరికుప్పలు కొన్ని పట్టుకొని తీవ్రంగా నష్టపోతున్నామని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు వినతి పత్రాలు అందించామని, అవి బుట్ట దాకలవుతున్నాయి తప్ప అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడానికి నాయకులు ఎవరూ కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.అగ్నిమాపక కేంద్రాలు కొవ్వూరు, జంగారెడ్డిగూడెంలలో సుమారు 40 కిలోమీటర్ల దూరం ఉండడం అక్కడి నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునేటప్పటికీ అంతా బూడిద మిగులుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరము మండలంలో ఎక్కడో ఒక చోట బేరన్లకు ని పట్టుకుని దగ్ధమవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని, గగ్గోలు పెడుతున్నారు.20 సంవత్సరాలుగా రైతులు గోపాలపురంలో, దేవరపల్లి మండలంలో గాని, అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు స్పందించి రైతుల రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొనిఅగ్నిమాపక కేంద్రం గోపాలపురం నియోజకవర్గ ఏర్పాటు చేయాలి! అని మండల ప్రజలు కోరుతున్నారు.



